ప్రెస్ రిలీజ్ తేది.05-04-2021

దేశంలో హరిత విప్లవం తీసుకువచ్చిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ కొనియాడారు .

సోమవారం నాడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేటులో జయంతి వేడుక నిర్వహించారు. జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు వెంకటేశ్ ధోత్రే, కామారెడ్డి ఆర్‌డిఓ ఎస్.శీను, మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇందూప్రియా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ఆ కాలంలోనే దేశంలో హరిత విప్లవం తీసుకువచ్చిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని అన్నారు. సమానత్వానికి నిరంతరం పాటుపడ్డారని, వారి జీవిత చరిత్రను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వారికి అందినప్పుడే బాబూ జగ్జీవన్‌రామ్ కలలు సాకారమైనట్లు అని, అందుకోసం కోసం మనమందరం నిరంతరం పాటుపడాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి రజిత, జిల్లా ఎస్‌సి కార్పోరేషన్ అధికారి దయానంద్, జిల్లా ఎస్‌టి సంక్షేమ అధికారి అంబాజీ, జిల్లా మున్సిపల్ కమిషనర్ దేవేందర్, అధికారులు పాల్గొన్నారు.

========================జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది